నమస్తే తెలంగాణ
కామారెడ్డి
10 | నిజామాబాద్, బుధవారం 19 మార్చి 2025 | KAMAREDDY

## పెండింగ్ బిల్లులేవి?

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాటలతోనే ప బ్బం గడుపుతున్నదని అంగన్‌వాడీలు విమర్శించారు. రిటైర్మెంట్ అయిన వాళ్ల కు బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వట్లేదన్నారు. పలు బిల్లులతో పాటు టీఏ, డీఏలు చాలా పెండింగ్‌లో ఉన్నాయని తెలి పారు. మినీ అంగన్‌వాడీలకు తొమ్మి ది నెలల నుంచి మెయిన్ జీతం ఇవ్వట్లే దని, వెంటనే జీతం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిం దని, అమలు చేయకుండా మోసం చేస్తు న్నదన్నారు. తమ సమస్యలు పరిష్కరిం చక పోతే పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు.

# మాట తప్పడం కాంగ్రెస్ పార్టీ నైజం

- ఆడ పిల్లలకు స్కూటీలు ఇవ్వాలి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

ఖలీల్‌వాడి, మార్చి 18: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట తప్పడం, మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీ నైజమని ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆడపిల్లలకు వెంటనే స్కూటీలు ఇవ్వాలని ప్లకార్డ్సుతో మంగళవారం శాసనసభ ప్రాంగ ణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లా డుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను వంచించి నట్లు విద్యార్థులను కూడా మోసం చేసిందన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ సభలో తాము ఇచ్చిన హామీలు అమలు చేయ లేమని కాంగ్రెస్ పార్టీ చేతులెత్తేసిందని, డిగ్రీ, ఆపై చదివే విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలుచేయకపోతే ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు.

**కాంగ్రెస్ పార్టీ వల్లే బీసీలకు అన్యాయం**

కాంగ్రెస్ పార్టీ వల్లే బీసీలకు అన్యాయం జరిగిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీనిచ్చి, గతే డాది కేవలం రూ.9,200 కోట్లను మాత్రమే కేటాయించిం దని తెలిపారు.





నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ టీచర్లను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- న్యాయం కోసం మహిళా ఉద్యోగుల పోరుబాట
- ఉద్రిక్తంగా మారిన కలెక్టరేట్ ముట్టడి
- దౌర్జన్యానికి దిగిన పోలీసులు
- ఒక్కొక్కరిని చుట్టుముట్టిన నలుగురు, ఐదుగురు ఖాకీలు
- కాళ్లు చేతులు పట్టి పశువుల్లా లాక్కెళ్లిన వైనం
- పలువురు ఉద్యోగులకు గాయాలు
- గంటన్నర పాటు కొనసాగిన తీవ్ర ఉద్రిక్తత



సమస్యలు పరిష్కరించాలని చేతులెత్తి కలెక్టర్‌ను వేడుకుంటున్న అంగన్‌వాడీలు



అంగన్‌వాడీ టీచర్‌ను ఈడ్చుకెళ్తున్న పోలీసులు

# అంగన్‌వాడీలపై ఖాకీ జులుం!



కంఠేశ్వర్, మార్చి 18: సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్‌వాడీలపై పోలీసులు జులుం ప్రదర్శించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిపై బల ప్రయోగం చేయడం అనేక విమర్శలకు తావిచ్చింది. మహిళలని కూడా చూడకుండా కాళ్లు చేతులు పట్టి లాక్కెళ్ల డంతో పలువురు గాయపడ్డారు. అయినప్పటికీ ఏమాత్రం భయపకుండా అంగన్‌వాడీలు ఆందోళన కొనసాగించడంతో గంటన్నరకు పైగా ఉద్రిక్తత కొనసాగింది. చివరకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వచ్చి మాట్లాడడంతో పరిస్థితి అదుపు లోకి వచ్చింది. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు కొద్దిరోజు లుగా పోరాటం చేస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రావడం లేదు. ఈ క్రమంలో మంగళవారం నిజామాబాద్ కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఉదయం 9.30 గంటలకే కలెక్టరేట్ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. తమ సమస్యలకు సమాధానం దొరికే వరకు కదిలేది లేదని అంగన్ వాడీ ఉద్యోగులు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో లోపలికి వెళ్లే అవకాశం లేకపోవడంతో కలెక్టరేట్ ఉద్యోగులు రోడ్డుపైనే వేచి ఉండాల్సి వచ్చింది. పోలీసులు వచ్చి ఆందోళన విరమిం చాలని నచ్చజెప్పేందుకు యత్నించగా మహిళా ఉద్యోగులు తామ గోడు వెల్లబోసుకున్నారు.

**మేం మనుషులం కాదా?**

తమ ఇక్కట్లను ఏకరువు పెట్టిన అంగన్‌వాడీలు ప్రభుత్వ తీరు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కారు తమను కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశా రు. మేము చేసేది పని కాదా? మేము మనుషులం కాదా? మాకు కుటుం బాలు లేవా? చాలీచాలని వేతనాలు ఇస్తే ఎట్లా బతికేదని వాపో యారు. రూ.13 వేల జీతంతో పిల్లలను ఎలా పోషించాలని ప్రశ్నించారు. కనీస వేతనం రూ.26వేలు చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చేది అరకొర వేతనం.. అది కూడా నెలల తరబడి ఇవ్వకపోతే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు.

సరైన జీతం ఇవ్వ



కపోగా పని పేరిట తీవ్ర ఒత్తిళ్లు చేస్తున్నారని వాపోయారు. ఫోన్ యాప్ తీసుకువచ్చి, ఇబ్బందులు పెడుతున్నారని, యాప్ పని చేయకపోయినా మెమోలు ఇచ్చి జీతాలు కట్ చేస్తున్నారన్నారు. ఫోన్ యాప్ తొలగించాలని, ఫొటో క్యాప్చర్ తీసివేయాలని డిమాండ్ చేశారు.

**మహిళా ఉద్యోగులను ఈడ్చిపారేసిన పోలీసులు**

కామారెడ్డి, మార్చి 18 : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కామారెడ్డిలో అంగన్‌వాడీ టీచర్లు కలెక్టరేట్ ఎదుట 48 గంటల మహాధర్నా చేపట్టారు. అంగన్‌వాడీ టీచర్ల 23 డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్‌లోకి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వాగ్వాదం చోటు చేసుకోవడంతో అదనపు కలెక్టర్ విక్టర్ వచ్చి మాట్లాడారు. ఆయనకు వినతి పత్రం ఇచ్చారు.

కామారెడ్డి కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ టీచర్లను అడ్డుకుంటున్న పోలీసులు



## ఖాకీల బల ప్రయోగం

శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలను సముదాయించేందుకు పోలీసులు యత్నించారు. అయితే, కలెక్టర్ వచ్చి తమ సమస్యలు ఆలకించే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదని వారు స్పష్టం చేశారు. దీంతో వారిపై పోలీసులు బల ప్రయోగానికి దిగారు. సీఐటీయూ నాయకులను బలవంతంగా తరలిస్తుండగా, మహిళా ఉద్యో గులు అడ్డుకున్నారు. వారిపై పోలీసులు జులుం ప్రదర్శిం చారు. ఒక్కొక్క ఉద్యోగినిని నలుగురైదుగురు పోలీసులు చుట్టుముట్టడంతో వారు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మహిళ లని కూడా చూడకుండా కాళ్లు చేతులు పట్టి పశువులను లాక్కెళ్లినట్లు లాక్కెళ్లారు. ఈ క్రమంలో పలువురికి గాయా లయ్యాయి. తమ సమస్యలు తీర్చే వరకూ కదిలేది లేదని, ప్రాణాలు పోయినా లెక్క చేయమని ఉద్యోగులు కంటతడి పెట్టడం అక్కడున్న వారిని కలిచి వేసింది. చివరకు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హను మంతు అక్కడకు రావడంతో గంటన్నరకు పైగా కొనసాగిన ఉద్రిక్తత చల్లారింది. అంగన్ వాడీలు తమ గోసను ఆయన దృష్టికి తీసుకె ళ్లారు. తమ సమస్యలు పరిష్కరించాలని చేతులెత్తి వేడుకున్నారు.

## పది నెల్ల నుంచి బిల్లులు వస్తలే..



బిల్లులు రాకపోవడంతో మస్తు పరేషాన్ అయితుంది. పది నెలల నుంచి హౌస్ రెంట్ రావటం లేదు. కూర గాయల బిల్లు ఇవ్వట్లేదు. రిటైర్మెంట్ అయిన టీచర్స్ ఇప్పటివరకూ ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వలేదు. ప్రభు త్వం అంగన్‌వాడీలను పూర్తిగా విస్మరించింది.

**- కె.సునీత, అంగన్‌వాడీ టీచర్, నాందేవ్‌వాడ**

## హామీలు ఏమయ్యాయి?



ఎన్నికల ముందర రేవంత్‌రెడ్డి మస్తు హామీలు ఇచ్చిండ్రు. జీతాలు పెంచుతామని, రెగ్యులరైజ్ చేస్తామని మాట చెప్పిండ్రు. మొన్న ఈ మధ్య చలో హైదరాబాద్ నిర్వహించినప్పుడు కూడా పెంచుతామని హామీ ఇచ్చిండ్రు. కానీ ఇప్పటి దాకా ఏమీ చేయలేదు. ఎన్నిసార్లు చెప్పినా ఏం లాభం లేదని విసుగు వచ్చి గిట్ల రోడ్డెక్కాల్సి వచ్చింది.

**- కవిత, అంగన్‌వాడీ ఉద్యోగిని, ఆర్మూర్**

## హక్కులు అడిగితే దౌర్జన్యమా?



ప్రభుత్వం మా సమస్యలు పట్టించు కోక పోవడంతోనే రోడ్డుపైకి వచ్చాం. సమస్యలు పరిష్కరించాలని మేము శాంతి యుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యంగా లాక్కెళ్లి వ్యాన్లలో పడేశారు. మా హక్కులు మేము అడి గితే ఇంత దౌర్జన్యం చేస్తారా? సమ స్యలు పరిష్కరించ కుంటే ప్రభు త్వానికి తగిన బుద్ధి చెబుతాం.

**- దేవ గంగు, జిల్లా అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు**



# పసుపు రైతులను మోసం చేస్తే సహించేదిలేదు..

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్
- నిజామాబాద్ మార్కెట్ యార్డు సందర్శన



మార్కెట్ యార్డులో పసుపు నిల్వలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

కంఠేశ్వర్, మార్చి 18 : రైతులను మోసం చేస్తే సహించేది లేదని అద నపు కలెక్టర్ కిరణ్‌కుమార్ హెచ్చరిం చారు. మంగళవారం ఆయన వ్యవ సాయ మార్కెటింగ్ శాఖ అధికారు లతో కలిసి జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శిం చారు. మార్కెట్ యార్డులో వ్యాపా రులు, దళారులు సిండికేట్‌గా మారి పసుపు రైతులను మోసాలకు గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పసుపు రైతుల సమస్యలు, మోసపోతున్న వైనంతోపాటు పదిరోజుల క్రితం అదనపు కలెక్టర్ మార్కెట్ యార్డు ను సందర్శించి, చర్చలు జరిపినా ఫలితం లేకపోవడంతో నమ స్తే తెలంగాణ దినపత్రికలో 'దగా పడు తున్న పసుపు రైతు' శీర్షికన మంగ ళవారం కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ స్పందించారు. అద నపు కలెక్టర్‌ను మార్కెట్ యార్డును సందర్శించాలని ఆదేశించారు. ఈ మేరకు అదనపు కలెక్టర్ కిరణ్‌కు మార్ మార్కెట్ యార్డును సంద ర్శించి మార్కెటింగ్ శాఖ అధికారు లతో సమావేశమై రైతులను మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరిం చారు. రైతులకు నాణ్యమైన వస్తు వును తీసుకురావాలని కోరుతూనే మంచి ధర కల్పించాలని సూచిం చారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి గంగు బాయి, గ్రేడ్ -2 కార్యదర్శి శ్రీధర్, సిబ్బంది ఉన్నారు.

# తడిలేని మడులు రైతన్న దిగులు

- అడుగంటుతున్న భూగర్భ జలాలు.. వట్టిపోతున్న బోర్లు
- చివరి ఆయకట్టుకు అందని నిజాంసాగర్ నీరు



సాగునీరు అందక ఎండిన పొలాన్ని చూపిస్తున్న ఆయకట్టు రైతులు

కోటగిరి, మార్చి 18: యాసంగి పంట ల సాగులో రైతులను నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. సాగునీరందక పొట్ట దశలో ఉన్న పంటలు ఎండిపోవ డంతో రైతులు దిగులు చెందుతున్నా రు. కోటగిరి మండల జైనాపూర్ చివరి ఆయకట్టు కింది రైతుల పరిస్థితి దయనీ యంగా మారింది. కండ్ల ముందే పంట ఎండిపోతుండడం ఆవేదనకు గురిచేస్తు న్నది. ముదురుతున్న ఎండలకు బోరు బావులు వట్టిపోయి చుక్కనీరూ పోయ డంలేదు. కనీసం నిజాంసాగర్ కాలువ ద్వారానైనా చివరి తడి అందించి పంటను కాపాడుకుందామంటే చివరి ఆయకట్టు వరకూ నీళ్లు అందడంలేదు. ఉమ్మడి జిల్లాలో రోజురోజుకూ భూగర్భ జలాలు అడుగంటు తున్నాయి. ఎక్కడ చూసినా రైతులు సాగు చేసిన పంటలు కండ్ల ముందే ఎండిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పంటలకు సాగు నీరందక ఎండిపోతున్నాయని రైతులు కంటతడి పెడుతున్నారు. నిజాంసాగర్ డీ -28, 1 కెనాల్ ద్వారా నీటిని విడుదల చే శారు కానీ, చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదు. కోట గిరి మండ లం జైనాపూర్ శివారులో సుమారు 400 ఎకరాలు వరి పంటకు 'సాగర్' నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పొలంలో నీళ్లు లేక నేల నెర్రెలు బారు తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పంటలను సాగు చేశా మని, పంట పొట్ట దశలో ఉన్న సమ యంలో నీళ్లు అందక పంట తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నదని వాపో తున్నారు. ముఖ్యంగా దిగుబడిపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కండ్ల ముందే పంట ఎండుతున్నది..**



ఐదెకరాల్లో వరి సాగు చేసిన. నిజాం సాగర్ కాలువ నీరు పంటకు అందకపో వడంతో కండ్లముం దే పంట ఎండిపోతు న్నది. నీరు లేక భూమి నెర్రెలు బారింది. కాలువ నీటిని వదిలినా చుక్క నీరు కూడా పంటకు అందడం లేదు. అధికా రులు స్పందించి నీరు అందించాలి.

**- పత్తి శ్రీను, రైతు, జైనాపూర్, కోటగిరి మండలం**

**పంటలను కాపాడాలి..**



ప్రస్తుతం వరి పంట గింజ కట్టే దశలో ఉన్నది. మరో తడి అందితే పంట కోత కు వస్తున్నది. కానీ ప్రస్తుతం విడుదల చేసిన కాలువ నీరు చివరి ఆయకట్టు వరకు అందడం లేదు. పంటలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలా లు అడుగంటడంతో బోరు నీరు సరిపోవడం లేదు. నిజాంసాగర్ నీటిపై అధికారులను అడిగితే సమా ధానం ఇవ్వడం లేదు.

**-పత్తి సాయిలు, రైతు, జైనాపూర్**

# కాంట్రాక్టర్ల సిండికేట్‌కు బ్రేక్

**పోలీసు బందోబస్తు మధ్య సాగిన నవీపేట మేకల సంత వేలం**

నవీపేట, మార్చి 18: రాష్ట్రంలోనే రికా ర్డు స్థాయిలో జీవాల క్రయ విక్రయా లు జరిగే నవీపేట మేకల సంత వేలం పోలీసు బందోబస్తు మధ్య సాగింది. 30 ఏండ్లలో ఎన్నడూ లేని విధంగా రూ.61.31 లక్షలకు ధర పలుకగా.. వేలం దక్కించుకోవడానికి విశ్వప్రయ త్నాలు చేసిన కాంట్రాక్టర్ల సిండికేట్‌కు బ్రేక్ పడింది. నవీపేట పంచాయతీ ఆవ రణలో మంగళవారం కార్యదర్శి రవీం దర్ అధ్యక్షతన పోలీసుల బందోబస్తు మధ్య మేకల వారంతపు సంతకు నిర్వ హించారు. మొత్తం 105 మంది రూ.లక్ష డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పలువురు కాంట్రాక్టర్లు పోటీపడగా మండ ల కేంద్రానికి చెందిన ఇజాజ్ హైమద్ రూ.61.31 లక్షలకు దక్కించుకున్నట్లు కార్యదర్శి తెలిపారు.

**గతేడాదికన్నా రూ.20 లక్షలు ఎక్కువ**

గతేడాది మేకల సంతకు వేలంలో రూ.40.50 లక్షల ఆదాయం వచ్చింది. గతేడాదితోపోల్చితే ఈసారి ఆదాయం రూ. 20 లక్షలు ఎక్కువగా సమకూ రింది. పెద్ద వాహనాలకు రూ. 200, మధ్యంతర వాహనాలకు రూ. 100, ఆటోలు, ట్రాలీ ఆటోలకు రూ. 50, ఒక్కో మేక, గొర్రెకు రూ. 20 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించారు.



మేకల సంత వేలంలో అధికారులను నిలదీస్తున్న గ్రామ యువకులు

**వారంతపు సంతకు రూ.14.1 లక్షలు**

వారంతపు సంత వేలంలోనూ తీవ్ర పోటీ ఏర్పడగా.. నవీపేటకు చెందిన డాంగే సతీశ్ రూ. 14.1 లక్షలకు దక్కిం చుకున్నాడు. సులభ్ కాంప్లెక్స్ వేలం పాటకు పంచాయతీ నిర్ణయించిన ధర రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో నాగనాథ్ తెలిపారు.

**అధికారుల నిలదీత**

మేకల సంతలో సౌకర్యాలు లేకపోవడం తోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతు న్న నేపథ్యంలో గ్రామ యువకులు వే లంలో అధికారులను నిలదీశారు. దీం తో సౌకర్యాల కల్పనకు సంత ఆదా యం నుంచి 25 శాతం నిధులను ఖర్చు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.